# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

ఆదివారం
14 డిసెంబర్
2025




# పల్లె పోరులో 'నోట్ల' వర్షం!

**ఓటుకు రూ.2000.. పోటీ ఉన్నచోట 5000 వరకు పంపిణీ..**

**అంతా ఆన్‌లైన్‌లోనే! ఫోన్ పే గూగుల్ పే లోనే చెల్లింపులు..**

**నేడు మధ్యాహ్నం 3:00 నుండి ఓట్ల లెక్కింపు**

**టెన్షన్ టెన్షన్‌గా అభ్యర్థులు..**




**కోదాడ/నినాదం:** నగదు, మద్యం, నజరానాల హోరులో పల్లె ఓటరు నిద్ర కోల్పోయాడు. సర్పంచ్ ఎన్నికల యుద్ధంలో కదనరంగంగా మారిన పల్లెలు, కేవలం ఒకే ఒక్క రాత్రిలోనే అంచనాలను, అభ్యర్థుల తలరాతలను తలకిందులుగా మార్చాయి. పోలింగ్ ఒకరోజు ముందు వరకు వెనుకబడి ఉన్నవారు ముందుకు పరుగు తీయగా, గెలుపు తథ్యం అనుకున్న పలువురు చతికిలపడ్డారు. ఒకరికి మించి మరొకరు ఓటరు ప్రసన్నం కోసం చేసిన ప్రయత్నం అంతా ఇంతా అని చెప్పడం అసాధ్యంగా మారింది. రాత్రంతా అభ్యర్థులు, వారి ముఖ్య కార్యకర్తలు నిద్ర మానుకొని ఊరు తిరగగా ఓటర్లను కూడా నిద్రపోకుండా చేశారు. ప్రచారానికి తక్కువ సమయం చిక్కడంతో చివర రోజు రాత్రి నగదు, మద్యం, నజరానాలు పెద్ద మొత్తంలో పోటీపడి అందించారు. అనేక గ్రామాలలో సర్పంచ్లతో పాటు వార్డు సభ్యులు కూడా పోటీపడి ఓటర్ ప్రసన్నంఇంతా అని చెప్పడం అసాధ్యంగా మారింది. రాత్రంతా అభ్యర్థులు, వారి ముఖ్య కార్యకర్తలు నిద్ర మానుకొని ఊరు తిరగగా ఓటర్లను కూడా నిద్రపోకుండా చేశారు. ప్రచారానికి తక్కువ సమయం చిక్కడంతో చివర రోజు రాత్రి నగదు, మద్యం, నజరానాలు పెద్ద మొత్తంలో పోటీపడి అందించారు. అనేక గ్రామాలలో సర్పంచ్లతో పాటు వార్డు సభ్యులు కూడా పోటీపడి ఓటర్ ప్రసన్నం కోసం సర్వశక్తులు వినియోగించారు.

**ఏరులై పారిన మద్యం**

పోలింగ్ కు ముందు రోజు రాత్రి అభ్యర్థులకు, ముఖ్య కార్యకర్తలకు నిద్రలేకుండా పోయింది. ప్రచారం తక్కువ సమయం చిక్కడంతో అభ్యర్థులు ఎక్కువ మొత్తం శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం వరకు భారీగా ఖర్చుపెట్టారు. పార్టీల వారీగా అభ్యర్థులు ఇంటింటికి వెళ్లి మందు, నగదు, చీరలు, చికెన్, మటన్ ప్యాకెట్లు పంచడంతో గ్రామస్తులకు కూడా నిద్ర లేకుండా చేశారు. జనరల్ స్థానాల్లోనే కాకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వుడ్ స్థానంలో కూడా భారీగా అభ్యర్థులు ఖర్చు పెట్టారు. ఒకరు ఒక ఓటుకు వెయ్యి రూపాయలు ఇస్తే, మరొకరు రూ.1500లు, ఇంకొకరు రూ.2వేలు ఇచ్చి ఓటర్లను సంకట స్థితికి చేర్చారు. పురుషులకు మందు బాటిళ్లు ఒకరికి మించి మరొకరు పోటీపడి ఇచ్చారు. అనంతగిరి మండలంలోని ఓ గ్రామంలో ప్రతి ఓటర్ కు కేజీ మటన్ మహిళలకు చీరతో తో పాటు మరికొన్ని వస్తువులు, 2000 రూపాయల నగదు పంపిణీ చేసినట్లుగా సమాచారం.. అంటే ఈ లెక్కన ఆ ఒక్క గ్రామంలోనే ఓటుకి 5000 వరకు ముట్టినట్లుగా సమాచారం... ఆ ఒక్క గ్రామానికి 40 నుండి 45 లక్షల వరకు అభ్యర్థి పెట్టుకున్నారు.

**నిద్ర పోనిస్తే పాపం**

ఎలక్షన్లు ఏమోగానీ రాత్రి నిద్ర పోనిస్తే పాపం' అంటూ ఒక పెద్దాయన తన అనుభవాన్ని చెప్పుకొచ్చారు. ఒకరు పోగానే మరొకరు వచ్చి తలుపు కొట్టడం, మేము లేచి తలుపు తీయడం ఇట్లే తెల్లారిపోయిందని కళ్ళు నలుస్తూ వివరించారు. వాళ్ళు ఇచ్చేవి వద్దన్నా మొహమాటం పెట్టినట్లు చెప్పుకొచ్చారు. అభ్యర్థులు ఇచ్చేవి తీసుకుంటే ఓ బాధ, తీసుకోకపోతే మరో సమస్య ఏర్పడిందని, ఇచ్చేది వద్దంటే 'నాకు ఓటు వేయకూడదని అనుకుంటున్నావా?' అని నిష్ఠూరం చేశారని పలువురు ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. చాలా గ్రామాల్లో పోలింగ్ ముందు రోజు రాత్రి అభ్యర్థులు చక్రం తిప్పడంతో అప్పటిదాకా ఉన్న పరిస్థితులు మారిపోయాయి. నిన్నటి వరకు ఫలానా అభ్యర్థి ముందున్నాడనుకుంటే తెల్లారేసరికి పరిస్థితులు మారిపోయినట్లు గ్రామస్తులు చర్చించుకోవడం కనిపిస్తుంది.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం**



**కరీంనగర్, డిసెంబర్ 13(నినాదం) :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 14, జరగనున్న రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సీపీ గౌస్ ఆలం తెలిపారు. ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం అనంతరం, ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు.రెండవ విడత మండలాలు (5) కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చిగురుమామిడి, గన్నేరువరం, తిమ్మాపూర్, మానకొండూర్ సమస్యాత్మక కేంద్రాలు గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారు. బలగాల మోహరింపు: ప్రతి పోలింగ్ స్టేషన్‌లో స్టాటిక్ పోలీసు పార్టీ, మరియు ప్రతి మార్గంలో రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు. స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్: ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు. ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం. పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లు మరియు ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు. మొదటి విడత ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 852 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో 06 ఏసీపీలు, 18 ఇన్స్పెక్టర్లు, 36 ఎస్సైలు, 37 ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్స్, 450 కానిస్టేబుళ్ళు, 40 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 165 హెూంగార్డ్స్ తో 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పాటుగా అదనంగా ఈ విడతలో ఎన్.సీ.సీ. సభ్యులను కూడా వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. సమాచారం వేగంగా చేరవేసేందుకు 5 మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి, వైర్ లెస్ కమ్యూనికేషన్‌ను పూర్తి సంసిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ వివరించారు. విజయోత్సవ ర్యాలీలపై నిషేధం. ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు. సీపీ గౌస్ ఆలం ఎన్నికలు ప్రశాంతంగా, విజయ వంతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## కేశవరావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బొంతు శ్రీదేవి యాదవ్



**కాప్రా, డిసెంబర్ 13 (నినాదం) :** ప్రభుత్వ సలహాదారుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు కె. కేశవరావు జన్మదినం సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ సందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాలు, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# స్వేచ్ఛగా ప్రజలు ఓటు హక్కును వినియోగించాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**రెండవ విడత గ్రామ పంచాయతీ పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి...**

**ఉదయం 7 గంటల నుండి ఒంటి గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్**

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ**

**ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు...**





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 13 (నినాదం) :** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ప్రజలు స్వేచ్ఛ, న్యాయబద్ధంగా ఓటు హక్కును వి నియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.నేడు (డిసెంబర్ 14న) రెండవ విడత గ్రామ పంచాయతీల ఎన్నికల సం దర్భంగా కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాల, కామేపల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన ఎన్ని కల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసె ప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందికి క లెక్టర్ పలు సూచనలు చేస్తూ, నిబం ధనల మేరకు విధులు నిర్వర్తిం చాలని, ఎక్కడ ఎటువంటి వివా దాలు లేకుండా సజావుగా ఎన్ని కలు జరిగేలా చూడాలని అన్నారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగో ళానికి తావులేకుండా సిబ్బందికి ఎ న్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి చెక్ లిస్టు ఆధారంగా అం దినదా లేదా అన్నది జాగ్రత్తగా పరి శీలించుకోవాలని, ఉప సర్పంచ్ ఎన్నిక తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని,పంచా యతీ ఎన్నికల్లో నిబం ధనల ప్రకా రం ఎన్నికల సిబ్బంది తమ విధు లు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ నేడు రెండవ విడతలో జిల్లా నందు ఆరు మండలాల (ఖ మ్మం రూరల్, కూసుమంచి, ముది గొండ, నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం, కామేపల్లి) పరిధిలో సర్పం చ్, వార్డు మెంబర్ స్థానాలకు పో లింగ్ జరుగుతుందని అన్నారు. పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంట ల నుండి కౌంటింగ్ నిర్వహించి, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక ద ృష్టి పెట్టి ఏలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శా ఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పిం చామని వివరించారు. సమస్యా త్మక పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గు ర్తించి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతరం ప ర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాల లో మైక్రో అబ్జర్వర్లు నియమించిన ట్లు కలెక్టర్ తెలిపారు.గ్రామ పంచా యతీ పోలింగ్ లో ప్రజలు స్వేచ్ఛ, న్యాయబద్ధంగా ప్రజాస్వామ్యం ద్వారా లభించిన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఓటు వి లువైనదని, ఓటర్లు అందరూ నిరి?త సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోను కా కుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో పూర్తి అయ్యే వరకు గ్రామాలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని, మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థు లు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని, ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అ ధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేప ట్టాలని అధికారులను కలెక్టర్ ఆదే శించారు.ఈ కార్యక్రమంలో మం డల ప్రత్యేక అధికారులు యం.వి. మధుసూదన్, శ్రీలత, ఖమ్మం ట్రాఫి క్ ఏసీపీ బి. శ్రీనివాసులు, తహ సీల్దార్లు సుధాకర్, రవి కుమార్, యంపిడివో లు రవీందర్, జశ్వంత్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులందరూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించాలి



**మహేశ్వరం డిసెంబర్ 13 (నినాదం) :** తుక్కుగూడ జిహెచ్ఎంసి జన్నాయి గూడెం లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం రావిరాల సన్నిధానం గురు స్వాములు ఆకుల రమేష్ స్వామి నిమ్మ రాజేశ్వర్ రెడ్డి స్వామి సోప్పురి దర్శన్ స్వామి ఉప్పునూతల నాగరాజు స్వామి జల్లెల రమేష్ స్వామి పాలకూర ఆంజనేయులు స్వామి పుంటి కుర శేఖర్ రెడ్డి స్వామి జమ్మల మధుకర్ రెడ్డి స్వామి ముచ్చ యాదగిరి రెడ్డి స్వామి ల కరకమలముల చేత సప్పిడి వెంకటేష్ మరియు శీను గార్ల మహా పడిపూజ ఎంతో భక్తిశ్రద్ధలతో జరిగింది ఈ కార్యక్రమం లో తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటే కార్ మధుమోహన్ గారు మాజీ కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి గారు అంబోజి శ్రీకాంత్ స్వామి జి రమేష్ స్వామి కటికపెల్లి చెన్నయ్య గౌడ్ పాలకూర కిషోర్ గౌడ్ నక్క బాలేష్ యాదవ్ మరియు రావిరాల సన్నిధానం స్వాములు మరియు పెద్దలు మహిళలు యువకులు చిన్నారులు ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు

# దశావతారంలో శ్రీవారి దర్శనం



**అల్వాల్, డిసెంబర్ 13 ( నినాదం) :** అలంకారాలకు నిలయం శ్రీ ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలోని మూలవిరాట్ స్వామి వారు నేటి శనివారం ఆదిశేష, సుదర్శన, పాంచజన్య, హల, ధనుస్సు, నందక, పరశు, గరుడ దండ, వేణువు ఇత్యాది తిరువాభరణాలతో, మత్స్య, వరాహ, న ృసింహ రూపాలు, దశావతారాల వడ్డాణం,ఎదపై ఉభయదేవేర్లతో, తిరుముఖంపై పచ్చ కర్పూర నామంతో భక్తులను అనుగ్రహిస్తూ దర్శన భాగ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి వారికి అశోక్ నగర్ వాస్తవ్యులు ఒక కిలో నాలుగు వందల గ్రాముల బరువు గల సింహ, వరాహ ముఖాలు రెండు కలిపి (1400 గ్రాములు) గల వెండి ఆభరణాలు ఆలయం లో సమర్పించారు. వాటిని ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు త్రిముఖ శ్రీనివాసుడు గా నేటి శనివారం స్వామివారిని అలంకరించారు. ఈ అదుతే అలంకరణలో స్వామివారి దర్శనార్థం సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వేంచేసి దర్శించుకున్నారని అన్నారు. ప్రతి శనివారం నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాద్ వితరణ చేసాము. సాయంత్రం సంకట విమోచన ఆంజనేయ స్వామివారికి అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు వడమాల సేవ నిర్వహించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ క్లర్క్ సంద్ర సుధాకర్, ఆలయ అభివ ృద్ధి కమిటీ సభ్యులు, శ్రీవారి సేవ భక్తబ ృందం, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# శాంతియుత ఎన్నికల నిర్వహణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం : ఎస్పీ శబరీష్..

**మహబూబాబాద్ డిసెంబర్ 13(నినాదం):** ఆదివారం జిల్లాలో నిర్వహించనున్న రెండవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టామని జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు. రెండవ విడత పంచాయతీ ఎన్నికల కోసం 5 డిఎస్పీలు, 17 సీఐలు, 50 ఎస్.ఐలు మొత్తం 1200 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.ప్రతి గ్రామంలో పకడ్బందీ భద్రతా చర్యలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాల మొహరించయని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను, సిబ్బందికి ప్రత్యేక దిశానిర్దేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామంలో శాంతిభద్రతలు క్షుణ?ంగా పర్యవేక్షించేలా పోలీస్ బలగాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలను క్రిటికల్, సాధారణ, అత్యంత సున్నిత ప్రాంతాలుగా వర్గీకరించి, పరిస్థితిని బట్టి అదనపు పోలీస్ బలగాలను మోహరించినట్లు వివరించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావు ఇవ్వకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.ప్రజలు, అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య పండుగ అయిన ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు

# ప్రజాపంథా అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

**పోటు రంగారావు..**

**మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య..**

**మాజి జెడ్పిటిసి చంద్ర అరుణ..**

**టిడిపి మండల అధ్యక్షులు తోలేం సాంబయ్య..**

**యువసేన అధ్యక్షులు ఎస్.కె అజాద్**




**గుండాల, డిసెంబర్ 13 (నినాదం):** మండల కేంద్రంలో శనివారం సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని గుండాల మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గుండాల మండల కేంద్రంలో గుండాల గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేస్తున్న ఈసం శ్రీను (శంకర్) ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ గుండాల పురవీధుల గుండా అరుణోదయ డప్పు కళాకారుల ఆటపాటలతో ఓటర్లను ఓటు అడుగుతూ ప్రజలు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలలో ఉమ్మడి గుండాల మండలంలో 8 పంచాయతీలకు పోటీ చేస్తున్నారని వారిని గెలిపించే బాధ్యత ప్రజలదేనని అన్నారు. గుండాల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఈసం శ్రీను ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. గుండాల అభివ ృద్ధికి బాటన్న, కోటన్న, లింగన్న తో పాటు గుమ్మడి నర్సయ్య అధికార పార్టీల వెంటబడి రోడ్డు సౌకర్యం కరెంటు సౌకర్యం కల్పించేందుకు ఎంతో క ృషి చేశారని అన్నారు. ఎన్నికల కోసం రంగులు మారుస్తూ అవకాశం దొరికితే సంపాదన ధ్యేయంగా పనిచేస్తారని అట్లాంటి వారిపట్ల ఓటర్లు జాగ్రత్తగా ఆలోచన చేసి ఓటుతో తిరస్కరించాలని కోరారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పాల్గొని మాట్లాడుతూ, ఈసం శంకర్ అడవిలో పేరని ఊళ్లో ఈసం శ్రీను అని ఈ సమాజం మారాలని దోపిడీ లేని సమాజం కావాలని అన్నల మాట అడవి బాట అని బాటన్నా లింగన్నతో పని చేశాడని అన్నారు. గుండాల గ్రామపంచాయతీ ప్రజలు చైతన్యం ప్రదర్శిస్తూ జనం కోసం పనిచేసే ఆదివాసి బిడ్డ ఈసం శంకర్ ఎన్నికల గుర్తు ఉంగరం గుర్తుపై మీఅమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని ఓటరు మహాశయులకు విజ్ఞప్తి చేశారు. మాజీ జెడ్పిటిసి చంద్ర అరుణ టిడిపి మండల అధ్యక్షులు తోలేం సాంబయ్య యువసేన అధ్యక్షులు ఎస్.కె ఆజాద్ లు మాట్లాడుతూ గుండాల గ్రామపంచాయతీలో గుండాల మండల కేంద్రం ప్రజా సమస్యలకు నిలయంగా ఉంటుంది కనుక బస్టాండు సంత డెవలపింగ్ గవర్నమెంట్ హాస్పటల్ పోస్టుమాటం గది డ్రైనేజీ కాలువలు ఇలా ఎన్నో సమస్యలు గుండాల గ్రామపంచాయతీలో ఉన్నాయి కనుక ఈ సమస్యలను పరిష్కరించాలంటే ప్రశ్నించే గొంతుక ఈసం శ్రీను (శంకర్) లాంటి నాయకుడు కావాలని గుండాల గ్రామ పంచాయతీ ప్రజలు కోరుకుంటున్నారు కనుక మాస్ లైన్ బలపరుస్తున్న అభ్యర్థి ఈసం శంకర్ ఉంగరం గుర్తుపై గ్రామపంచాయతీ ప్రజలు అమూల్యమైన ఓటు వేసి ఈసం శంకర్ ని గెలిపించాలని విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాచర్ల సత్యం, మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, తెల్లం రాజు, సనప సుగుణ రావు, ఇల్లందుల అప్పారావు, సనప కిషీందర్రావు, ఇల్లందుల నరసింహులు, ఊకే బాబు, పూనెం లక్ష్మయ్య, కోడూరు జగన్, వుకే బాబు, ఎస్ కే వసీం, డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీనియర్ సిటిజన్స్ సన్మాన కార్యక్రమం

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో గల యోగ హాల్ లో శనివారం సీనియర్ సిటిజన్స్ సంఘాల సమాఖ్య కూకట్‌పల్లి చాప్టర్, తెలంగాణ వారి ఆధ్వర్యంలో 80 సంవత్సరాల వయసు పైబడిన సీనియర్ సిటిజన్స్ కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు, వివేకానంద నగర్ కాలనీ ప్రెసిడెంట్ వడ్డేపల్లి రాజేశ్వర రావులతో కలిసి సీనియర్ సిటీజన్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 80 సంవత్సరాల వయసు పైబడిన సీనియర్ సిటిజన్స్ కు సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఒకే వేదికపై ఇంత మందికి సన్మానం చేయడం అరుదైన విషయమని అన్నారు. మంచి ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ, మంచి జీవన శైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రెసిడెంట్ రామచంద్రారెడ్డి, సంజీవ రెడ్డి, చంద్రమోహన్ సాగర్, సీనియర్ సిటీజన్స్ తదితరులు పాల్గొన్నారు.



నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం 14 డిసెంబర్ 2025

## మామను కొట్టి చంపిన అల్లుడు

### -అతని తల్లితండ్రుల అరెస్ట్
### మహబూబాబాద్ టౌన్ తిరుపతి రావు.



**మహబూబాబాద్ డిసెంబర్ 13(నినాదం):** బోజ్యా తండా, మర్రిగూడెం గ్రామం, గార్ల మండలానికి చెందిన బానోత్ లాలూ నాయక్ మహబూబాబాద్ పాత కలెక్టర్ ఆఫీస్ ప్రాంతంలోని బాలాజీ హిల్స్ లో ఉంటూ, తన కూతురు శ్రీ సాయిలహరిని కురవి మండలం, గుండ్రాతిమడుగు పెద్ద తండాకు చెందిన నిందితుడు గుగులోత్ గాంధీబాబు %ూ/శీ% సీతారాం ప్రస్తుత నివాసం మిల్ట్రీ కాలనీ అను అతనికి ఇచ్చి వివాహం జరిపించినారు. వివాహం జరిగిన సంవత్సరం నుండి శ్రీ సాయిలహరిని తన పుట్టింటి నుండి అదనపు కట్నం, బంగారం తేవాలని నిందితుడు తన తల్లిదండ్రులు, చెల్లెతో కలిసి శారీరకంగా, మానసికంగా హింసించేవాడు. దాంతో శ్రీ సాయిలహరి మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో వరకట్నపు కేసు పెట్టగా, తన భర్త, అత్తమామలు పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడి, తనని వారి ఇంటికి తీసుకెళ్లినారు. అప్పటి నుండి మృతుడు తన తల్లిదండ్రులతో కలిసి శ్రీసాయిలహరిని ఆమె పెట్టిన కేసు వెనక్కి తీసుకొమ్మని, అదనపు కట్నం, బంగారం తీసుకు రమ్మని కొట్టి వేదిస్తూ, తేది: 11-12-2025 గురువారం రాత్రి కూడా ఆమెతో గొడవ పడి, కొట్టి, చంపడానికి ప్రయత్నం చేస్తుండగా, అట్టి విషయం తన తండ్రి/ మృతుడు లాలూ నాయక్ కు ఫోన్ చేసి చెప్పగా, వెంటనే మృతుడు అతనితో పాటు తన కొడుకు ప్రదీప్ ను వెంటబెట్టుకుని మిల్ట్రీ కాలనీలోని నిందితుని ఇంటికి వెళ్లగా, నిందితుడు గాంధీ బాబు మరియు అతని తల్లితండ్రులు ముగ్గురు మృతుడు లాలునాయక్ అతని కొడుకు ప్రదీప్ లపై మూకుమ్మడిగా దాడి చేసి, వారిని చేతులతో పిడిగుద్దులు గుద్ది చంపుటకు ప్రయత్నించినారు. అట్టి దెబ్బలకు మృతుడు బానోత్ లాలూ నాయక్ తేదీ. 12.12.2025 రోజున శుక్రవారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ హాస్పిటల్ లో చనిపోయాడు. అట్టి విషయంపై మృతుడి కొడుకు ప్రదీప్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా, లిమహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ %+%. మహేందర్ రెడ్డి కేసు నమోదు చేసి, వారిని అరెస్ట్ చేసి ఈ రోజు కోర్టులో హాజరుపరిచినారు. 24 గంటలలో నిందితులను అరెస్ట్ చేసిన మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్, టౌన్ %ూ× వాఎ% షకీర్ మరియు సిబ్బందిని మహబూబాబాద్ టౌన్ %ఇుూ చీ%. తిరుపతి రావు అభినందించారు.


అరెస్ట్ అయిన నిందితుల వివరాలు:

1) గూగులోత్ గాంధీ బాబు తండ్రి: సీతారాం, వయస్సు: 30 సం. లు, కులం: లంబాడ, నివాసం: మిలిటరీ కాలనీ, మహబూబాబాద్, పెద్ద తండా, గుండ్రాతిమడుగు, కురవి మండలం.

2) గూగులోత్ సీతారాం తండ్రి: రాంచంద్రు, వయస్సు: 56 సం. లు, కులం: లంబాడ, నివాసం:మిలిటరీ కాలనీ, మహబూబాబాద్ పెద్ద తండా, గుండ్రాతిమడుగు, కురవి మండలం.

3) గూగులోత్ కవిత భర్త: సీతారాం, వయస్సు: 50 సం. లు, కులం: లంబాడ, నివాసం: మిలిటరీ కాలనీ, మహబూబాబాద్ పెద్ద తండా, గుండ్రాతిమడుగు, కురవి మండలం.


## ఆవులు జాతీయ గోమాతగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టం తీసుకురావాలి





**మునుగోడు డిసెంబర్ 13 (నినాదం) :** శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం మునుగోడు నియోజకవర్గం. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ లో శనివారం అన్న ప్రసాద వితరణ మరియు సాయంత్రం అల్పాహార వితరణ సముద్రాల శేఖర్ గుప్త-పల్లవి దంపతులు, కుమారుడు స్మరన్ కూతురు ఆధ్య మరియు, స్వర్గీయ ఉప్పల కరుణాకర్ జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని ఉప్పల పద్మ వారి కుమారుడు గిరీష్ గార్లు మరియు నీల అక్షయ్-సారిక దంపతులు సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన ప్రభులు మాట్లాడుతూ, ఆవును కేంద్ర ప్రభుత్వం జాతీయ గోమాతగా గుర్తించి పార్లమెంటులో చట్టం తీసుకురావాలని గోవు హిందువులకు పవిత్రమైన దేవత అని నమ్ముతున్నారని, హిందువుల మౌనభావాలను గౌరవించి తక్షణమే ఈ పార్లమెంటు సమావేశంలో గోవును జాతీయ గోమాతగా గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు. కామిశెట్టి భాస్కర్ గుప్త గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, గురుస్వాములు, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, బోరేం రాజశేఖర్ రెడ్డి, కుంటల శశికాంత్, పాశం కృష్ణ, దొర్నాల పాండు, గుండెబోయిన అంజయ్య, పల్సం రాజేష్ గౌడ్ బాలగొని మల్లేష్ గౌడ్, అప్పిడి శ్రీను, రమణ, పెంబర్ల గణేష్, బోరేం శ్రవణ్ కుమార్ రెడ్డి,జాజుల శివ, జిట్ట శివకృష్ణ, ఉప్పు దుర్గాసాయి, ఇమ్మడి ఈశ్వర్, కేతారాజు మహేష్,మిర్యాల విజయ్, ఎస్ ఆర్ సి తెజేశ్వర్, మంద విజయ్ రెడ్డి, కళ్లెం కృష్ణ,జోగేరందర్, నారెందర్ నాయక్, చామకూరి వివేక్ వర్ధన్, కళ్లెం తీరమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి పాడే మోసిన సర్పంచ్



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 13 (నినాదం)** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం పొలికేపాడు గ్రామంలో శనివారం బీబీ బేగం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ నక్క బంగారయ్య మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. మృతదేహాన్ని స్మశాన వాటికకు తీసుకెళ్తుండగా సర్పంచ్ నక్క బంగారయ్య పాడే మోసి అందర్నీ ఆశ్చర్యపరిచారు. కులమతాలకు అతీతంగా ఉండాలన్న సందేశం కల్పించినట్లయింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుంటి శేఖర్, వద్దేమాన్ వెంకటస్వామి, గువ్వల చెన్నయ్య, ఏదుట్ల రవి తదితరులు ఉన్నారు.

# రేగళ్ల పెద్ద తండా అభివృద్ధికి కాంగ్రెస్‌నే భరోసా

**ఊరి సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి లావుడ్యా పూర్ణ**

**జిల్లా నాయకులు తూము చౌదరి**

**పూర్ణను గెలిపించాలని కోరుతూ గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం**



కొత్తగూడెం, డిసెంబర్13(నినాదం) రేగళ్ల పెద్ద తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న లావుడ్యా పూర్ణ గెలుపును కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తూము చౌదరి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తూము చౌదరి మాట్లాడుతూ.. "రేగళ్ల పెద్ద తండా గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లావుడ్యా పూర్ణను భారీ మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదలు, రైతులు, గిరిజనులు, మహిళల పక్షానే నిలిచిన పార్టీ. గ్రామ పంచాయతీ స్థాయిలో కూడా నిజాయితీ, సేవాభావంతో పనిచేసే నాయకత్వం అవసరం ఉంది" అని అన్నారు. లావుడ్యా పూర్ణ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే వ్యక్తి అని, గ్రామ సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించే సామర్థ్యం ఉన్న నాయకుడిగా ప్రజల ఆదరణ పొందుతున్నారని తెలిపారు. తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం, మహిళా సంక్షేమం, యువతకు ఉపాధి వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన దృష్టితో పనిచేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయని, అదే స్ఫూర్తితో గ్రామ పంచాయతీ పాలన కూడా కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని లావణ్య పూర్ణకు మద్దతు ప్రకటించారు. రేగళ్ల పెద్ద తండా ప్రజలు అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటు న్నారని, ఆ ఆశయాలకు కాంగ్రెస్ పార్టీ మాత్రమే న్యాయం చేయగలదని తూము చౌదరి స్పష్టం చేశారు.

## ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి


**కొత్తగూడెం(లీగల్), డిసెంబర్13(నినాదం):**
ఈ నెల 20వ తేదీన కొత్తగూడెం క్లబ్ లో జరుగు ఇండియాన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర ఐదవ సదస్సును జయప్రదం చేయాలని ఐ.ఎల్.పీ.ఏ జిల్లా కన్వీనర్ జే గోపికృష్ణ కోరారు. శనివారం జిల్లా కోర్టు లైబ్రరీ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఇచ్చిన పిలుపులో భాగంగా బ్లాక్ కోట్స్ ఫర్ బ్లూ రెవల్యూషన్ న్యాయవాదుల హక్కులు,సమస్యలు,భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని,న్యాయవాదులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన,సామాజిక,ఆర్థిక సమస్యలపై నిరంతర పోరాటం చేయడమే కాకుండా, ప్రత్యేకంగా అట్టడుగు వర్గాల న్యాయవాదులను విద్య ద్వారా మాత్రమే విముక్తి చేయాలనే లక్ష్యంతో 365 రోజులు ఆన్లైన్ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని జూనియర్ సివిల్ జడ్జ్ (జెసిజె),అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (ఎపిపి) తదితర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న న్యాయవాదులకు నిరంతరంగా అందిస్తున్న ఏకైక న్యాయవాద సంస్థ ఐ.ఎల్.పీ.ఏ నిలుస్తోందని, మహాత్మా జ్యోతిబా పూలే,బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ భావజాలాన్ని ఆధారంగా




చేసుకొని,సమానత్వం,న్యాయం,సామాజిక చైతన్యాన్ని లక్ష్యంగా పెట్టుకొని న్యాయవాదుల మధ్య అవగాహన పెంచుతూ,వృత్తిలో వెనుకబడిన వర్గాలకు దిశానిర్దేశం చేసే ఈ రాష్ట్ర మహాసభను అందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎల్.పీ.ఏ సభ్యులు భానుప్రియ,యెర్రా కామేష్, సాధిక్ పాషా,అంబటి రమేష్,మారపాక రమేష్, వడ్లకుండ హరి తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి


**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్13(నినాదం)**
జిల్లాలో ఆదివారం నిర్వహించనున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియను శాంతియుతంగా, పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని ఏడు మండలాల్లో 156 గ్రామపంచాయతీలకు సర్పంచ్ పదవులు, 1,392 వార్డులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, ఎన్నికల ప్రక్రియలో భాగంగా 16 గ్రామపంచాయతీల్లో సర్పంచ్ పదవులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయని తెలిపారు. పాండురంగాపురం గ్రామపంచాయతీ పరిధిలో నామినేషన్లు దాఖలు కాకపోవడంతో పాటు, చాప్రాలపల్లి గ్రామపంచాయతీకి సంబంధించి కోర్టు కేసు పెండింగ్‌లో ఉండటంతో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడలేదని కలెక్టర్ వివరించారు. దీంతో మిగిలిన 138 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ పదవులకు ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. అలాగే మొత్తం వార్డుల్లో 248 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయని పేర్కొన్నారు. పాండురంగపురం గ్రామపంచాయతీ పరిధిలో 8 వార్డులు, చాప్రాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 8 వార్డులు, పాల్వంచ మండలం సంఘం గ్రామపంచాయతీ పరిధిలో 4వ, 8వ వార్డులు, పాల్వంచ మండలం సోములగూడెం గ్రామపంచాయతీ పరిధిలో 1వ, 3వ వార్డులు, అశ్వరావుపేట మండలం కేసప్పగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని 2వ వార్డుకు నామినేషన్లు దాఖలు కాకపోవడంతో, మిగిలిన 1,123 వార్డులకు రేపు ఆదివారం ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టి అదే రోజున ఫలితాలు ప్రకటించేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఇందుకోసం లెక్కింపు కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది, భద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతులు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. రెండవ విడత ఎన్నికలు అన్నపురెడ్డిపల్లి, అశ్వరావుపేట, చంద్రుగొండ, చుంచుపల్లి, దమ్మపేట, ములకపల్లి, పాల్వంచ మండలాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విడతలో మొత్తం 1,392 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, 2,11,892 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని కలెక్టర్ వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్ తదితర మౌలిక వసతులు అందుబాటులో ఉంచామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు



అవసరమైన బ్యాలెట్ బాక్సులు, సీల్స్, ఓటర్ల జాబితాలు, ఫారాలు తదితర అన్ని ఎన్నికల సామగ్రిని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు ఇప్పటికే తరలించడం జరిగిందని పేర్కొన్నారు. పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సమయానికి చేరుకుని విధులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పోలింగ్ సిబ్బంది, సెక్టార్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, రిటర్నింగ్ అధికారులకు ముందుగానే శిక్షణ అందించామని, ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. భద్రతా పరంగా జిల్లా పోలీస్ శాఖతో సమన్వయం చేసి సున్నితమైన, అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, చెక్‌పోస్టులు, మొబైల్ పెట్రోలింగ్ ద్వారా అక్రమ నగదు, మద్యం రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కీలక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణకు ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఎన్నికల సిబ్బంది అందరూ ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ సహకరించాలని కోరారు. జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

## మీ పదేళ్ల పాలనపై మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా చర్చకు సిద్ధమా?

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 13 (నినాదం) :**
మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా పదేళ్లపాటు పాలించిన పరిపాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అని బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి సవాల్ విసిరారు. శనివారం నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తాపై తీవ్ర విమర్శలు చేశారు. తమ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పై గణేష్ గుప్తా కొన్ని అవాస్తవ ఆరోపణలు చేసి తన రాజకీయ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేశారని అన్నారు. కేవలం జీవోలతో అభివృద్ధి జరగదని గణేష్ గుప్తా గుర్తించాలని హితావు పలికారు. తమ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ వచ్చిన తర్వాత నిజామాబాద్‌కు రూ.130 కోట్లకు పైగా నిధులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. కావాలంటే బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. పదేళ్ల గణేష్ గుప్తా పాలనలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. మా నాయకుడు చేస్తున్న అభివృద్ధిని చూసి నేనే తెచ్చానని చెప్పుకోవడం మానుకోవాలని హెచ్చరించారు. ఇకపై మా ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు చేస్తే, రాబోయే రోజుల్లో ప్రజలే తగిన సమాధానం చెబుతారని స్పష్టం చేశారు. మాజీ ఎంపీ కవిత బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మీద ఆరోపణలు చేస్తుంది త్వరలోనే మాజీ ఎమ్మెల్యేల బాగోతం కూడా బయట పెట్టాలని అని కోరారు. మాటల రాజకీయాలు చేస్తున్నారు తప్ప, ప్రజలకు చేసిన అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రాని ప్రజాసమస్యలు, ఇప్పుడు రాజకీయ లాభం కోసం గుర్తుకు రావడం విచారకరం అని అన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, మాట్లాడే ముందు, తన పదవీకాలంలో చేసిన అభివృద్ధి పనుల లిస్టు బయట పెట్టాలి. కేంద్ర ప్రభుత్వ నిధులతో జరిగిన అభివృద్ధిని తమ




ఖాతాలో వేసుకోవడం సరికాదు. నిజాం ప్రజలకు తెలుసు అన్నారు. జీవితంలో గణేష్ గుప్త తమ నేత అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తతో అభివృద్ధి విషయంలో పోల్చుకునే స్థాయి గణేష్ గుప్తకు లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా నిత్యం రోడ్లపై తిరుగుతూ ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప తన పదేళ్ల కాలంలో ప్రజలకు ఏ ఒక్క మంచి చేయలేదని ఆయన అన్నారు. ఆయన హయాంలో నాణ్యతలేని స్ట్రీట్ లైట్లను నగరంలో అమర్చి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వాడుకో లేరా అని ప్రశ్నించారు. కేంద్రంతో కేంద్ర మంత్రులతో అమృత్ భారత్ కింద నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు తేవడంతో పాటు, అసెంబ్లీలో రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కలవలేరా అని గుర్తుకుతెచ్చారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, ఆ అభివృద్ధిని తట్టుకోలేకే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు. పనుల్లో రాజకీయ విమర్శలు ప్రజాస్వామ్యంలో సహజమే, కానీ ప్రజల నమ్మకాన్ని మోసం చేయడం మాత్రం సరైంది కాదన్నారు. మాటలతో కాదు, పనులతోనే నాయకత్వం కొలుస్తారు.

## కూరాకుల పుల్లయ్య కి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు.



వి.వి పాలెం కూరాకుల పుల్లయ్య శనివారం అనారోగ్యంతో పరమపదించారు. వారి మృతికి నివాళులు అర్పించిన మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జెసీ కృష్ణ,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ కూరాకుల వలరాజు,నాయకులు కుతుంబాక నరేష్,రాజు,శ్రీను తదితరులు...

## లారీ బైక్ ఢీకొని వ్యక్తి మృతి



**మునుగోడు డిసెంబర్ 13 (నినాదం)** లారీ బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మునుగోడు నియోజకవర్గం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. చౌటుప్పల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మండల పరిధిలోని పీపుల్ పహాడ్ గ్రామానికి చెందిన, బొమ్మిడి నర్సిరెడ్డి తండ్రి అచ్చిరెడ్డి వయస్సు (72) వృత్తి వ్యవసాయం అను వ్యక్తి శనివారం సాయంత్రం నాలుగు గంటలకు పీపుల్ పహాడ్ నుండి తన యొక్క ఎలక్ట్రికల్ వెహికల్ టిజి 30 ఏ 5697 గల బండిపై బయలుదేరి చౌటుప్పల్ వస్తుండగా బస్టాండ్ వద్దకు రాగానే వెనుక నుండి వస్తున్న లారీ ఎన్ ఎల్ 01ఏబి 8550 గల లారీ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి అతని బైక్ కు ఢీకొట్టి అతని మీది నుండి ఎక్కించినాడు అతడికి బలమైన రక్త గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కొడుకు బొమ్మిడి రామ్మోహన్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చౌటుప్పల్ ఎస్సై యాదగిరి తెలిపారు.

## రెండు ఫొటోలు రావాలి ఐఎంఏ నుండి క్యాలెండర్ అడ్వర్టైజ్మెంట్ ఉంది

### సంతాన సాఫల్యం.. ఒయాసిస్ జననీ యాత్ర లక్ష్యం

**- ఫర్టిలిటీ పై అవగాహన**

**-ఉచిత కన్సల్టేషన్.. ఫర్టిలిటీ పరీక్షలు**

**-పిల్లలు లేని దంపతులకు ప్రత్యేక చికిత్స మా ప్రత్యేకత**

**డాక్టర్ జలగం కావ్య రావు..**

**జమ్మికుంట, డిసెంబర్ 13 (నినాదం):**
గ్రామీణ ప్రాంతాలలోని కొంతమంది దంపతులు వివాహం జరిగి రెండు లేదా మూడు సంవత్సరాలు దాటినప్పటికీ పిల్లలు లేకుండా అనుభవిస్తున్న మానసిక వేదనకు తెరదించేలా సంతాన సాఫల్యం అందించడమే ఒయాసిస్ జననీ యాత్ర లక్ష్యమని రీజినల్ మెడికల్ హెడ్ ఫర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ కావ్య రావు అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన జననీ యాత్ర ఫర్టిలిటీ శిబిరాన్ని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కనవేన తిరుపతి ప్రారంభించారు. ఫర్టిలిటీ అవగాహనను కుటుంబాలకు దగ్గర చేస్తూ సమాజ స్థాయి ఆరోగ్య చైతన్యాన్ని బలోపితం చేస్తున్న ఒయాసిస్ ఫర్టిలిటీ ప్రయత్నాలను ఆయన అభినందించారు. జీవనశైలిలో వస్తున్న మార్పులు ఆలస్య వివాహాలు శాస్త్రీయ అవగాహన లోపం వంటి కారణాలతో దంపతులను ఫర్టిలిటీ సమస్యలు ఏర్పడి పిల్లలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఓయాసిస్ జననీ యాత్ర బస్సు యాత్ర ద్వారా దంపతులకు ఉచిత పార్టీ కన్సల్టేషన్, ఉచిత ఏ ఎం హెచ్ పరీక్ష, ఉచిత వీర్య పరీక్ష ఉచిత హిమగ్లోబిన్ పరీక్షలు అందజేస్తూ సాక్షాదారిత ఫెర్టిలిటీ సమాచారాన్ని సమాజాల మధ్యకు నేరుగా తీసుకెళుతూ సరైన వైద్య మార్గదర్శకం అందించుతూ దంపతుల భవిష్యత్తుకు సంతాన సాఫల్యం దారి చూపుతుంది. ఈ సందర్భంగా ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ కావ్య రావు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ప్రజలకు ఫర్టిలిటీపై అవగాహన లేకపోవడం వల్ల తమకు పిల్లలు పుట్టరు అనే భావన అలాగే ఉండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాంటి వారికి ఒయాసిస్ జననీ యాత్ర బస్ సర్వీస్ ద్వారా సేవలను అందించుతూ సరైన మార్గదర్శకం చూపెట్టడం జరుగుతుందని వెల్లడించారు. 2009లో స్థాపించబడిన ఒయాసిస్ ఫర్టిలిటీ దేశవ్యాప్తంగా 34 కేంద్రాలతో రీప్రొడక్టివ్ హెల్త్ కేర్ సంస్థగా నిలుస్తుంది అన్నారు. శాస్త్రీయ నైపుణ్యం నైతిక వైద్య విధానాలు అత్యున్నత ఐవిఎఫ్ లతో ఇప్పటివరకు దాదాపు లక్ష 15 వేల మంది కుటుంబాలకు తల్లిదండ్రులయ్యే ఆనందాన్ని అందించడం జరిగిందన్నారు.